
# అమ్మదొంగ

## శ్రీరంగం



**సీనయ్య కొత్తగా స్కూల్‌లో చేరేడు. వాడిని స్కూల్‌లో చేర్పించడానికి వాళ్ళమ్మ ఎంతో కష్టపడింది. ఎందరి సహాయమో అర్థించింది.**

తనకు మెట్రిక్యులేషన్ కడుపునింపే ఉద్యోగాన్ని ఇవ్వకపోయినా, చదువులమీద నమ్మకం పోలేదు సీనయ్య తల్లి గంగకు.

సరిగ్గా సంవత్సరం క్రితంవరకు తనదో పెద్ద చదువనుకున్నది. నేను చదువుకున్నదానిని అన్న భావన కనపరిచేది.

కాని ఈ సంవత్సరం ఒక్కసారిగా బరువుపడ్డట్టు తన చదువు ఎందుకూ కొరగానట్టు తెలుసుకుంది.

దానికి కారణం మిడిల్ ఈస్ట్‌కు ఉద్యోగం గురించి వెళ్ళిన తన భర్త అక్కడే పెళ్ళిచేసుకుని ఒక సంసారాన్ని పెట్టేడని వినడమే.

అక్కడనించి కనీస అవసరాలను తీర్చే మనియార్డరు అందకపోవడమే.

సంసారం గడవక, తనకున్న వస్తువులన్నీ ఒక్కొక్కటే అమ్మింది.

ఇక ఇంట్లో ఏమీ అమ్మడానికి లేనిరోజున కనపడింది ఇంట్లోని మెట్రిక్యులేషన్ డిగ్రీ.

ఇలాంటి ఆయుధాన్ని చేతిలో పెట్టుకుని తన వస్తువులను అమ్ముకున్నందుకు బాధపడింది.

అంతే దాన్ని తీసుకుని బయులుదేరింది డబ్బు సంపాదించేందుకు. ఎక్కడకు వెళ్ళినా నో వేకెన్సీ బోర్డులే కనిపించేయి. విసిగిన గంగను ఆహ్వానించింది ఒక నర్సరీ.

"జీతం రెండొందలు. పనిచేస్తావా" అంది నర్సరీ స్కూలు.

తల ఊపక తప్పలేదు గంగకు.

సంవత్సరం అనుభవంలో రెండువందలు తన ఆకల్ని తీర్చలేదు. మరి కొడుకు ఆకల్ని, అవసరాలను ఎలా తీరుస్తాయి.

కాని ఈ రెండొందలూ గగనకుసుమం అవుతున్న ఈ కాలంలో అదే అపురూపం అని భావించింది.

తన డిగ్రీ తనకు పట్టెడన్నం పెట్టలేదు. కాని తనకొడుకుని మాత్రం ఈ చదువులలో దింపొద్దు. ఆకలి తీర్చలేని చదువులు ఇవి అని

## స్టాండర్డ్ కథలపోటీలో

## మూడవ బహుమతి పొందిన కథ


Banhar

మాత్రం అనుకోలేకపోయింది. అసలు ఆ ధ్యాసే కలుగలేదు. ఆ రెండువందలతోనే కొడుకుని స్కూల్లో వేసింది.

రెండు గదులే వున్నా సీనయ్యకు అవిమాత్రం మునుపటిలా కిక్కిరిసి కనిపించడంలేదు. చాలా విశాలంగా వున్నట్టనిపిస్తున్నాయి.

దానికి కారణం అందులో వున్న వస్తువులన్నీ అమ్ముడు పోవడమే. తన పుస్తకాలు తప్ప ఆ ఇంట్లో చెప్పుకోతగ్గ వస్తువులే లేవు. కానీ సీనయ్యకు ఆ గదిలో రోజూ ప్రొద్దున్న లేవగానే— రాత్రి పడుకోబోయేటప్పుడు కనిపించేది ఒకే ఒక విలువైన వస్తువు తల్లిచీర.

దాని విలువ అప్పుడే తన చుట్టూ వున్న పరిసరాలను అర్థం చేసుకుంటున్న సీనయ్యకే తెలుసు.

స్కూలునుంచి రాగానే ఇదివరకు ఆట అంటూ బయటకి వెళ్ళిపోయేవాడు సీనయ్య.

గంగ పిలిచి పిలిచి నోరుపడిపోయేది. కాని వాడు ఇంటిని అంటిపెట్టుకుని వుండేవాడుకాదు.

కానీ ఈ మధ్య ఇంట్లోని అన్ని వస్తువులూ హరించుకుపోయిన తర్వాత సీనయ్యలోని మార్పు గంగకూడా గుర్తించింది. కాని ఈ మార్పు ఎలా కలిగిందో ఆమెకు అర్థంకాలేదు.

స్కూలుకు వెళ్ళేదాకా సీనయ్య ఇంట్లోనే వుండేవాడు. స్కూలునుంచి వచ్చిన తర్వాత ఇంట్లోనే వుండేవాడు. బయటికి వాడుగాని వెళ్ళవలసి వస్తే ఇల్లు జాగ్రత్త, జాగ్రత్త అంటూ పదేపదే జెప్పి ఏదో పెన్నిధిని వదిలి వెళ్తున్నట్లు వెళ్ళేవాడు.

వాడు ఇంట్లో ఉన్నంతసేపూ వాడు చూసేది దండెంమీద ఎండుతుండే తల్లి చీరనే.

తల్లి అంటే వాడికి ప్రాణం.

కాని తల్లికి ఆ చీరంటే మరీ ప్రాణం.

తన తల్లికి వుంది ఈ ఒక్కచీరే. ఇంట్లో ఉన్నప్పుడు తల్లి ఒంటిమీద వుండేది చిన్న తువ్వాలు. దండెంమీద ఆరుతుండేది ఉతికిన చీర.

కొద్దికొద్దిగా ఈ మధ్య జ్ఞానం వస్తుందేమో. తల్లి ఇంట్లో వున్నప్పుడు తలుపు తెరిచేవాడుకాదు.

ఉండే ఒక్కగదిలోకి ఎవరైనా వస్తే తల్లి తుండుగుడ్డతో కనిపిస్తుందన్న బాధ వాడిని ఆవహించేది. అందుకే వీధి తలుపు తీయకుండానే జవాబు చెప్పేవాడు.

మరీ అత్యవసర పరిస్థితుల్లో తలుపు తీయవలసిన అవసరం వస్తే తల్లిని బాత్‌రూంలోకి పంపించి తలుపు తీసేవాడు. తల్లి వంటింట్లో వున్నప్పుడు ఆ చీరనే తదేకంగా చూస్తూ కూర్చునేవాడు.

అలా చూస్తుంటే అతని ముఖంలో రంగులు మారేవి.

అమ్మకు మరొకటి కట్టుకునేందుకు లేదే అన్న బాధ కనిపించేది. తనకు పెద్దచొక్కా వున్నా లాగు వున్నా బాగుండేది దాన్ని ఆమెకు ఇచ్చేవాడ్నే అన్న భావనకు గురి అయేవాడు.

అందుకే ఈ చీర వెల లేనిది.

దీన్ని తను ఎలాగైనా కాపాడుకోవాలి.

ఒకవేళ దీన్నేగనుక ఎవరైనా దొంగిలిస్తే — అమ్మ ఏం కట్టుకుంటుంది. భయం — ప్రేమ తెచ్చిన భయం.

అదే కారణమేమో దాన్ని విడిచి వాడు వెళ్ళలేకపోయేందుకు ఇంట్లో ఎప్పుడూ పడి వుండేందుకు.



## హామ్మోవ్

ప్రియుడితో గోముగా చెప్పింది పద్మ.

"మనం సింహాచలంలో పెళ్ళి చేసుకుందాం డియర్"

"హయ్యబాబోయ్.. అక్కడొద్దు పద్మా. మా ఆవిడ వుంటున్న వూరు అది"

*

## ఫెయిల్

సుబ్బారావ్‌తో చెప్పాడు డాక్టర్

"కంగ్రాచ్యులేషన్స్ సుబ్బారావుగారు! మీ భార్యకి చేసిన ఆపరేషన్ ఫెయిలైంది!"

—ఎ.రమణకుమార్ (వైజాగ్)

కానీ ఈ విషయాలు గంగకు ఏమీ తెలియవు.

సీనయ్య ఇంట్లో వుంటున్నాడని మురిసిపోయేది.

ముందుగదిలో కూర్చుని ఎవరైనా వస్తే పలుకుతున్నందుకు వాడు తనకు చేతికి అందివస్తున్నాడని అబ్బురపడేది.

రోజులు గడుస్తున్నాయి.

ఒకరోజు సీనయ్య లేచి చూసేటప్పటికి దండెంమీద చీర రోజూలాగే కనిపించింది.

కానీ చీరమధ్యలో—



## పుల్లద్రాక్ష

'గోబనావాస్'లో ఓ పార్టీకి అమీర్‌ఖాన్ భార్య రీనాతోసహా వచ్చాడు. వచ్చిన దగ్గర్నించి ఒకళ్ళనొకళ్ళు వదలకుండా ఇద్దరూ అంటిపెట్టుకునే ఉన్నారు.

అమృతాసింగ్ కూడా పార్టీకి వచ్చింది అమీర్‌తో కలిసి డాన్స్ చేయాలని ఉంది. కోరిక నెరవేరకపోవడంతో—

"అబ్బ... పెద్ద వీళ్ళే భార్యాభర్తలయినట్టు... ఒకళ్ళనొకళ్ళు వదలకుండా బల్లుల్లా ఎలా అతుక్కుపోయారో... అమీర్, రీనాల మధ్య ప్రేమ ఎంత గొప్పదో అందరికీ తెలుసున్న విషయమే'' అంటోంది అమృతాసింగ్.

అందని ద్రాక్ష పుల్లన అంటారు. ఇదేనేమో.

—వింజమూరి కృష్ణమూర్తి





కావాలి

"రిక్షా కావాలా బాబయ్యా?" అడిగాడు రిక్షావాడు.

"ఎంతకిస్తావేంటి?" అన్నాడు పావయ్య.

—ఎస్.ఎస్.మూర్తి (వెల్లూరు)

*

మంట

"మా పక్కింటి వాళ్ళ టి.వి. చూస్తున్నప్పటినుంచి ఒకటే కళ్ళ మంట డ్డాక్టర్" చెప్పాడు పేషెంట్.

"మీరూ ఒక టి.వి. తెచ్చుకుంటే సరిపోతుంది కదండి" సలహా ఇచ్చాడు డ్డాక్టర్.

—ఎ.వెంకటేష్ (పాముదుర్తి)

చీరికలాగా ఒక చిరుగు.

అంతే! వాడి గుండె కలుక్కుమంది.

తను దొంగలనుంచి అయితే చీరను కాపాడగలిగేడు. కాని చీరని ఈ చిరుగునుంచి కాపాడలేకపోయాడు.

వాడి భావాలు — వాడి వయసుకంటే తల్లిమీద అభిమానంనుంచి ఒక్కసారిగా పెద్దవయ్యాయి.

తన తల్లి ఈ చిరుగుల చీరతో బయటకి వెళితే అందరూ నవ్వరూ.

టీచర్ అన్న తర్వాత ఆకలితో అయినా వెళ్ళొచ్చుకాని చిరిగిన బట్టలతో వెళితే నలుగురూ ఏం అనుకుంటారు.

తన తల్లి అలా వెళ్ళకూడదు.

తువ్వాలు కట్టుకున్న తల్లి ఇంకా నిదురపోతూంది. మూరెడు తువ్వాలు కప్పలేని ఆమె శరీరభాగాలు—

వెంటనే లేచాడు సీనయ్య.

వాడికి ఏమి చేయాలో వెంటనే స్ఫురించింది

గూటిలో చిన్న ఇనప డబ్బా తీసాడు.

అందులోని సూదీ దారంతో చీర చినుగును కుట్టేశాడు.

మాయం అయిన చినుగు వాడికి ఇచ్చింది ఒక తృప్తిని. తిరిగి బెడ్‌మీదకు వచ్చి పడుకున్నాడు తల్లి పక్కన.

కొంతసేపు తర్వాత నిద్రలేచిన గంగ ఒంటిమీద తువ్వాలుతోనే ఇంటిపని అంతా ముగించింది.

ఆమెకు తెలుసు ఒక్కగానొక్క చీరను ఎంత పొదుపుగా వాడితే అంత మంచిదని. అంత మన్నికగా వుంటుందని.

తను మరో చీర కొనుక్కునే స్థితిలో లేదు. అందుకే స్కూలు టైమప్పుడే కట్టుకుంటుంది.

చీర కట్టుకున్నప్పుడు అతిజాగ్రత్తగా కదులుతుంది. ఏమరిపాటు ఏమాత్రం ప్రదర్శించినా చీర చిరగడం ఖాయం అని ఆమెకు తెలుసు.

ఇంటిపనంతా అయింతర్వాత చీర కట్టుకుంటున్నప్పుడు ఆమె శరీరానికి తగిలింది చీరకు కుట్టిన కుట్టు. అనుమానం వచ్చి చీర విప్పి చూసుకుంది.

చిరిగిన స్థలంలో కుట్టిన కుట్టు అది.

ఆమెకు అర్థంకాలేదు. తన చీరను కుట్టినవాళ్ళు ఎవరా అని.

ఆ అయోమయంలో ఆ కుట్టుని అలానే చూస్తూ పరిపరివిధాల ఆలోచిస్తోంది.

"అమ్మా!" అన్నాడు సీనయ్య.

"ఏంటిరా?" అంది గంగ.

"ఏమయిందమ్మా" అన్నాడు.

"ఏం కాలేదురా" అని "నేను బాత్‌రూంలో ఉన్నప్పుడు ఇంటికి ఎవరైనా వచ్చేరా?" అంది భయంభయంగా.

"నేను ఎవర్నీ ఇంట్లోకి రానీయనుగా"

"మరి ఈకుట్టు" అంది.

"నేనే కుట్టానమ్మా. చీర చిరిగిపోతే నాకు బాధ అనిపించి అలా చేశాను. బాగా కుట్టలేదమ్మా నేను"

అంతే! వాడిని దగ్గరకు తీసుకుని వాడి ముఖాన్ని ముద్దులతో నింపివేసింది.

"కన్నా! కన్నా! నా కన్నా" అంటూ హృదయానికి హత్తుకుంది.

తల్లి ప్రేమలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సీనయ్య అమ్మా స్కూల్ టైమ్ అవుతూంది" అన్నాడు.

"ఇవాళ స్కూల్‌కి పోవాలని లేదురా" అంది మధురిమలో మునిగిపోతూ.


"అలా అనకమ్మా" స్కూల్‌కి ఒక్కరోజు రాకపోయినా వాళ్ళు ఊరుకోరుగా" అన్నాడు.

సీనయ్య చెప్పింది నిజమే.

వెళ్ళాలని ఇష్టం లేకపోయినా బయలుదేరింది.

ఆ మర్నాడునుంచి సీనయ్య దినచర్య తల్లి చీర తనిఖీ చేయడంతో మొదలయ్యేది.

రోజురోజుకీ రంగులు వెలిసి తరగుతున్న






హల్లో జుహీ

బొంబే నుంచి వెలువడే 'మూవీ' ఫిల్మ్ మేగజైన్ వాళ్ళు జుహీచావ్లా అభిమానులు... 'జుహీ'ని ఫోన్లో పలకరించడానికి వీలుగా సరదాగా ఓ ఏర్పాటు చేశారు.

జూలై 3... 1991న ఉదయం 10 గంటల నుంచి 11.50 ని.ల వరకూ 4935636/ 4938311 / 4927059 ఈ మూడు ఫోను నెంబర్లలో దేన్ని డయిల్ చేసినా చాలు... జుహీని పలకరించే అవకాశం మీకు దొరికిందన్నమాటే.

కేవలం ఆ గంటన్నరలోనే... కొన్ని వేల మంది అభిమానులు జుహీని పలకరించి పరవశించారని... కంప్యూటర్ చెప్తోంది.

—వి.జగదీప్

చీరను చూస్తుంటే వాడిగుండె తరుక్కుపోయేది.

ఈ చీర చిరగలేదు అన్న రిలీఫ్ పొద్దున్నే వాడి ముఖంలో కనిపించేది.

కాని సరిగ్గా వారం తిరక్కుండానే మరో చిరుగు.

ఈసారి మరీ పెద్ద చిరుగు.

దాన్నీ మునుపటిలాగే కుట్టేదు.

తన కొడుకు తనకు చేదోడువాదోడుగా వుంటున్నందుకు ఆ తల్లి హృదయం ఉప్పొంగిపోతూంది.

రోజూలాగే ఆరోజు కొడుకుని స్కూలులో వదిలి తన స్కూల్‌కి వెళ్ళింది గంగ.

తిరిగి వస్తూ కొడుకుని తీసుకుని ఇంటికి వస్తూంది.

అలా కొంతదూరం వచ్చేప్పటికి —వెనకనుంచి

"ఆ చిరుగు ఇంకాస్త కిందకు చిరిగి వుంటే ఎంత బాగుండేదిరా" అన్న కామెంట్, అటు తర్వాత వెకిలి నవ్వులు వినిపించేయి సీనుకి.

అంతే! వాడు వెనక్కి తిరిగి చూసేడు.

నారో పాంట్ వేసుకున్న ఇద్దరు — వేలితో తల్లిరెండు పిరుదుల మధ్యస్థలాన్ని చూపిస్తున్నారు.

సీనయ్య తల్లి చేతిని వదిలేసి చిరుగున్నవైపుకి వచ్చి నిలబడ్డాడు.

అది కనబడకుండా తల్లినే అంటిపెట్టుకుని నడుస్తున్నాడు.

వాడికి, వాళ్ళు అన్న మాటల్లో పెద్ద అర్ధం తెలియలేదుకానీ, తెలిసిందల్లా — తన తల్లిని గేలి పట్టిస్తున్నారని.

ఒక చిరుగుకే ఇంతగా నవ్వుతున్నారు. రేపు రెండు చిరుగులు, ఎల్లుండి మూడు — కొన్నాళ్ళ తర్వాత చీరంతా చిరుగులు.

తన అమ్మ వెళ్ళి వచ్చినప్పుడల్లా నవ్వులు.

ఇలా అయేందుకు వీల్లేదు.

తను ఏమయినా చెయ్యాలి.

ఏం చేయాలో వాడి లేతమనస్సులో రూపు దిద్దుకుంది.

ఇంటికి ఇద్దరూ చేరింతర్వాత గదిలో తన పుస్తకాలు పడేసి—

"అమ్మా ఇప్పుడే వస్తాను" అంటూ బయటకు వెళ్ళిపోయాడు సీనయ్య. స్కూలునుంచి ఇంటికి, ఇంటినుంచి స్కూలుకీ తప్ప కొన్ని నెలలనుంచి బయటకే వెళ్ళని సీనయ్యని ఆశ్చర్యంగా చూస్తూ "ఎక్కడికిరా?" అంది.

"ఇప్పుడే వస్తాను" అంటూ ఆగకుండా బయటకు వెళ్ళిపోయాడు. సీనయ్య సరాసరి బట్టల కొట్టుకు వెళ్ళాడు. ఒక చీరని చూపిస్తూ "ఇది ఎంత?" అన్నాడు.

చూడముచ్చటగా వున్న చిన్నకుర్రాడి ఆ ఆనందం భంగం చేయడం ఇష్టంలేని షాపు యజమాని "వందరూపాయలు" అన్నాడు.

"అన్నిటికంటే చవక చీర ఎంత?" అన్నాడు సీనయ్య.

"యాభై రూపాయలు"


"అంతకంటే తక్కువచీర"

"వుండదు" అన్నాడు షాపు యజమాని.

"యాభైరూపాయలు" అంటూ మననం చేసుకుంటూ ఇంటివైపు నడుస్తున్నాడు సీనయ్య

అంతడబ్బు తనదగ్గర లేదు. తల్లిదగ్గర లేదు.

అయినా అర్జంటుగా అమ్మకు చీరకావాలి.



## ఏం చేస్తావ్?

మీనాన్న ఆస్తంతా అనాధ శరణాలయానికి రాసేస్తానన్నాడా...? మరి నువ్వేం చేయదలచుకున్నావ్? అడిగాడు మురళీ.

"వెంటనే ఆ అనాధశరణాలయంలో చేరదలచుకున్నా...!" అంది రాధ.

—ఎస్.ఎస్.మూర్తి

(నెల్లూరు)

తను కొనాలి. ఎలా? వున్న చీర సరిగ్గా ఒక నెలకంటే ఎక్కువ వచ్చేట్టు లేదు.

తను ఏమయినా చేయాలి.

అమ్మ చీర గురించి, అమ్మ నవ్వులపాలుకాకుండా ఉండడంగురించి తను యాభైరూపాయలు సంపాదించాలి. ఆ రోజంతా ఇంట్లో ఆలోచించేడు తనకు యాభై రూపాయలు ఎలా వస్తాయా అని.

తట్టలేదు సీనయ్యకి.

ఆ మర్నాడు — స్కూలులో కూర్చుని ఆలోచిస్తున్నాడు.

లంచ్ బెల్ అయింది స్కూల్‌లో.

తన స్టీల్ డబ్బాతీసి తింటూ ఆలోచిస్తున్నాడు.

తట్లేదు.

స్కూల్ విడిచే బెల్ కొట్టేరు.




ఓల్నీ చిక్స్

ఎంతోమంది హీరో హీరోయిన్లు పెదవులు కొరుక్కుంటూ... నోట్లో నోరుపెట్టి ముద్దెట్టుకుంటూ ఫోటోగ్రాఫర్స్‌కి స్టిల్స్ ఇచ్చారు. అవి పత్రికల్లోనూ... కవరు పేజీల మీద కూడా వచ్చాయి.

పాపం... ఓ ఫోటోగ్రాఫర్ వచ్చి వాళ్ళ పత్రిక కోసం ఓ చిన్న స్టిల్ కావాలని అడిగి రిక్వెస్ట్ చేస్తే... కాదనలేక 'సంగీతాని... అది బుగ్గ (పెదవులు కాదు... పొరపడకండి) మీద అంటే అంటనట్లుగా ముద్దెట్టుకున్నాను. అది తప్పా... మీరు నమ్మండి. నమ్మకపోండి. నాకా సమయంలో సల్మాన్ గుర్తేలేదు' అంటున్నాడు అమాయకంగా చుంకీ.

—శ్రీనివాస్





ఆనందం

"సారీ శ్రీనూ, నువ్వు ప్రేమించిన పద్మను నేనీవారంలో పెళ్ళి చేసుకుంటున్నాను" బాధపడ్తూ చెప్పాడు నారాయణ.,

"ఐతే కొద్దిరోజుల్లో నువ్వు తండ్రివి కాబోతున్నందుకు కంగ్రాట్యులేషన్స్ నారాయణా" ఆనందంగా చెప్పాడు శ్రీను.

—పద్మశ్రీ (మాణిక్యారం)

లేచివెళ్ళి ఒక మూలకి ఉన్న తన ఖాళీ టిఫిన్ డబ్బా తీసుకోబోతున్న సీనయ్య మెదడులో ఒక ఐడియా.

అంతే—

తన డబ్బా బదులు అందులో అందంగా తళతళలాడుతున్న ఖరీదైన డబ్బా బాగ్‌లో వేసుకున్నాడు.

పరుగుతో గేటు బయటకు వచ్చాడు.

సాధారణంగా గేటు బయట తల్లి వచ్చేదాకా నిలబడేవాడు.

కాని ఈరోజు మాత్రం అలా కాకుండా ఎక్కడా ఆగకుండా ఇంటికి వచ్చేడు.

ప్రక్క ఇంటివాళ్ళనుంచి తాళం తీసుకున్నాడు

ఇంట్లో ప్రవేశించి బాగ్ క్రిందపెట్టి అందులోంచి స్టీల్ డబ్బా తీసేడు.

అందంగా వుంది.

ఖరీదైన డబ్బాలా వుంది.

ఒక్క క్షణం దాన్నిచూసి అమ్మ వచ్చేలోపలే దీన్ని దాచేయాలి. అమ్మకు తెలియకూడదు ఈ సంగతి అనుకుంటూ ఇటూ అటూ చూశాడు. తల్లి కంటపడకుండా దాచే స్థలం కనిపించలేదు.

"ఏం చేయాలి. ఏం చేయాలి దీన్ని" అనుకుంటూ ఇంటిలో అలా తిరుగుతూనే వున్నాడు.

అతనిలో అసహనం పెరుగుతూంది.

తల్లి ఏ క్షణంలో అయినా రావచ్చు.

ఇది ఎందుకు తెచ్చేవురా అంటే అమ్మా నీగురించి దొంగతనం చేశాను. నేను అమ్మగురించి దొంగనయేను అని ఎలా చెప్పగలను.

అమ్మ ఏడ్వదూ తను అలా అంటే.

అమ్మకు తెలియకూడదు.

అమ్మకు చీర కొనాలి.

ఎలా?

చూపులతో శల్యపరీక్ష చేస్తున్న ఆ కళ్ళకు ఇంట్లోనే మూతతో డ్రెయినేజి కనిపించంది.

సీనుకు తెలిసింది ఎక్కడ దాచాలో.

ఒక ఇనపబద్ద తీసుకున్నాడు. కష్టమ్మీద డ్రెయినేజ్ మూత తీశాడు.

మూత తెరవగానే వాసన గుప్‌మంది.

అందులోని బొద్దింకలు బయటకు కొన్ని వచ్చేయి.

వాసన్నీ, బొద్దింకల్నీ భరిస్తూ తను తెచ్చిన స్టీల్ డబ్బాని అందులో పడేశాడు.

తిరిగి మూతని యధాస్థానంలో వుంచేడు.

బరువు తగ్గినట్టయింది.

హృదయం తేలికపడింది.

చేతులు కడుక్కుని తువ్వాలుకి చేతులు తుడుచుకుంటున్న సమయంలో వచ్చింది తల్లి.

"ఏంరా ఇవాళ నేను వచ్చేదాకా వుండలేదు'

"ఏంలేదమ్మా"

"నువ్వు కనిపించకపోతే నేను భయపడిపోయాను" అని రేపటినుంచి అలా చెయ్యకేం" అంది గంగ.

"రేపటినుంచి నేను ఇంటికే వచ్చేస్తానమ్మా" అన్నాడు సీనయ్య.

"ఎందుకురా"

"ఏమీ లేదమ్మా"

"సరే నీ ఇష్టం" అంది "నీ టిఫిన్ డబ్బా ఇవ్వరా కడిగేస్తాను" అంది.

అప్పటివరకూ తన టిఫిన్ డబ్బా గురించే ఆలోచించలేదు సీనయ్య. తల్లి అనగానే వెంటనే బాగ్ చూసుకున్నట్టు నటించి "అమ్మా నేను స్కూల్‌లో మరచిపోయాను. ఇప్పుడే తీసుకువస్తాను" అంటూ స్కూల్‌కి పరిగెత్తేడు.

సొట్టలతో రూపు పోగొట్టుకున్న సీనయ్య డబ్బా అతనిగురించే అన్నట్టు ఎదురు చూస్తూంది.

దాన్ని తీసుకుని ఇంటికి వెళ్ళిపోయేడు.


ఆ మర్నాంటినుంచి సీనయ్య వీలయినప్పుడల్లా ఒక టిఫిన్ డబ్బా తెస్తూనే వున్నాడు.

తెచ్చిన దాన్ని డ్రెయినేజ్ మాన్‌హోల్లో దాస్తూనే వున్నాడు.

సరిగా నెలన్నరలో పది డబ్బాలదాకా జమ అయ్యేయి.

ఈ నెలన్నరలో చీర అనేక చోట్ల చిరిగింది. ఇక దాన్ని కట్టుకోలేని స్థితికి మరొక రెండుమూడురోజుల్లో చేరుకునేటట్టుంది.

ఈరోజే వాటిని అమ్మేయాలి అనుకున్న సీనయ్య ఆరోజు మధ్యాహ్నం లంచ్ బెల్ కాగానే






శ్రీదేవికి ఒకప్పుడు సెక్రటరీగా వర్క్ చేసిన హరిసింగ్ ప్రస్తుతం శీబా దగ్గర సెక్రటరీగా పనిచేస్తున్నాడు.

హరిసింగ్‌ని మళ్ళీ పిలిపించుకుందామని శ్రీదేవికి మనసులో ఉన్నా అది ప్రెస్టేజీకి తగదు.

సింగ్ కూడా అందుకు పెద్దగా ఇష్టపడటంలేదు.

'శీబాలో ప్రతిభ వుంది. గొప్ప టాలెంట్ వుంది. ఓ రోజు తనో పెద్ద హీరోయిన్ అయిపోతుంది' అంటున్నాడు సింగ్.

సెక్రటరీ...

— వింజమూరి కృష్ణమూర్తి

ఇంటికి వచ్చాడు.

ప్రక్కవాళ్ళను తాళం చెవి అడిగి తలుపు తీద్దాం అనుకున్నాడు.

కాని తమ ఇంటి తలుపుకి తాళం వేసిలేదు.

అమ్మగాని వచ్చేసిందా అని తలుపు తోశాడు

లోపలినుంచి గడియవేసివుంది.

"అమ్మా" అని పిలిచేడు.

"వస్తున్నా" అన్న తల్లి కంఠం. అటు తర్వాత తెరుచుకున్న తలుపు.

గుమ్మంలో తల్లి.

కాని ఆమె శరీరం మీద చిరుగుల చీరలేదు.

అందమైన కొత్త ఖరీదైన చీర.

తదేకంగా ఆ చీరనే చూస్తున్నాడు సీనయ్య.

"ఇది... ఇది..." అన్నాడు చీరనే చూస్తూ...

"రారా కన్నా..." అంటూ "ఇది... ఇది అంటూ సీనయ్యని ఎత్తుకుని "చూడు ఎవరొచ్చారో" అంది.

సీనయ్య గదిలోకి చూశాడు.

అక్కడ అనేక సూట్‌కేస్‌లమధ్య తండ్రి.

"నాన్నా" అన్నాడు ఆనందంగా.

"సీనూ బాగున్నావా" అంటూ చేతులు చాపాడు తండ్రి.

అతని బాహువుల్లోకి పరుగెత్తేడు సీనయ్య.

"నువ్వు ఎప్పుడూ వెళ్ళిపోకు నాన్నా" అంటూ గట్టిగా హత్తుకుపోయేడు.

"వెళ్ళను సీనూ" నాకు యాక్సిడెంట్ అయి సంవత్సరంన్నర ఆసుపత్రిలో వుండకపోతే రెండేళ్ళు మీకు దూరంగా వుండేవాడినా నాన్నా" అన్నాడు స్వగతంలో తండ్రి.

ఆరోజు రమారమి మూడు సంవత్సరాల తర్వాత ఆనందం వెల్లివిరిసింది.

బట్టలతో, చీరలతో, బొమ్మలతో తిరిగి ఇల్లు క్రిక్కిరిసిపోయింది.

ఇంటినిండా కళ్ళు చెదిరే బట్టలు ఉన్నా సీనయ్య చూపులుమాత్రం మాన్‌హోల్ కవర్ మీదే వున్నాయి.

వాడికి ఆ కవర్‌కింద వున్న పది టిఫిన్ డబ్బాలే కనిపిస్తున్నాయి.

అందరూ నిద్రపోతూంటే అర్ధరాత్రి లేచాడు వాడు.

ఒక మూలగా కుట్లతో పారేసివున్న తల్లి చీరను తీసుకున్నాడు. దాన్ని పది ముక్కలుగా కత్తిరించాడు.

అటు తర్వాత ఒక తెల్లకాగితం తీసుకున్నాడు.

దాన్ని పది ముక్కలు చేశాడు.

ప్రతీ కాగితం ముక్కమీద నేను దొంగనికాదు. అమ్మగురించి దొంగని అయాను. నేను అమ్మ దొంగని అంటూ రాసి తను కత్తిరించిన పది చీర మడతల్లో ఒక్క కాగితాన్ని వుంచేడు.

గాఢంగా నిద్రపోతున్న తల్లీతండ్రీ లేవరని నిర్ధారించుకున్న తర్వాత డ్రైనేజి మూత తీసి పది టిఫిన్ డబ్బాలనీ తీశాడు.

ఒక్కో డబ్బాలో ఒక్కో కాగితాన్ని, చీరముక్కని వుంచి వాటన్నింటినీ ఒక సంచిలో పెట్టి దాన్ని తీసుకుని మెల్లగా తలుపుతీసి రోడ్డుమీదకు వచ్చాడు. నిర్మానుష్యమైన రోడ్డుమీద ధైర్యంగా నడుస్తూ స్కూల్ దగ్గరకి వచ్చేడు.

స్కూల్ గేటు మూసి వుంది.



గొడవ.

"నీవు మొగుడుతో అస్తమానూ గొడవ పడి అమ్మగారింటికి రావటం ఏం బాగోలేదు" రాధని మందలించింది తల్లి.

"ఎందుకు బాగుండదు" అంది.

"నేనుంటుంది కూడా మా అమ్మగారింట్లోనే కాబట్టి!" బాధగా చెప్పింది తల్లి.

—రమేశ్‌బాబు (పత్తిపాడు)

గేట్‌దగ్గర సంచీవుంచి, ఒక్కో టిఫిన్ బాక్స్‌నీ గేట్‌మీదనుంచి స్కూల్‌లోకి విసిరేస్తున్నాడు.

అన్ని బాక్సుల్నీ విసిరేసిన తర్వాత ఖాళీ సంచీ తీసుకుని ఇంటికివచ్చి తలుపుమూసి బెడ్‌రూం బల్బు వెల్తుర్లో తల్లినే రెప్పపాటు వేయకుండా చూస్తున్నాడు.

ఒళ్ళంతా చీరకప్పుకుని ప్రశాంతంగా నిద్రపోతున్న తల్లి. వాడి కళ్ళకు ఎంతో రిలీఫ్.

అమ్మా! అంటూ నేను దొంగనికాను. అమ్మదొంగని, అమ్మదొంగని అంటూ తల్లి వెచ్చని పక్కలో చేరిపోయాడు.

హాయిగా తృప్తిగా నిదురపోబోతూ ఒకసారి డ్రైనేజ్ మూతని కళ్ళతోనే స్పృశించాడు.

*



స్టేటస్

టీనాముసిం ప్రెగ్నెంట్ అన్న విషయం తెలుసున్నదే... హబ్బీ అనిల్ అంబానీతో కలిసి గోవా హాలీడే ట్రిప్ ముగించుకుని ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే... అక్కడ ఓ ఐదు షోఫర్డ్ కార్లు వీళ్ళకోసం వెయిట్ చేస్తున్నాయి.

టీనా, అనిల్‌ల కోసం ప్రత్యేకంగా ఓ కారు... మిగిలిన నాలుగు కార్లు లగేజి కోసం...

— వింజమూరి కృష్ణమూర్తి

